Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 158 | సోమమవారం 24 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

IRS PUBLICATIONS

irspublications12@gmail.com





## సత్యసాయి బాబా ప్రజల్లోనే దేవుడిని చూసారు

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**పుట్టపర్తి, పూర్య వాస్తవం:** సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానం అందించిన నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సాయిబాబా ప్రజల్లోనే దేవుడిని చూసారని, ప్రేమతో వారిని గెలుచుకున్నారని చెప్పి, "ప్రేమ ద్వారానే ఏదైనా సాధ్యమవుతుంది" అనే బాబా సందేశం యుగయుగాల పాటు ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. బాబా భౌతికంగా లేకపోయినా, ఆయన ఆలోచనలు, సేవాస్ఫూర్తి ఈ శత జయంతి ఉత్సవాల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తు న్నాయని అన్నారు. సేవలతో ప్రజల్లో దేవుడైన బాబా సర్కారులు అందించలేని చోట కూడా బాబా ట్రస్ట్ చేపట్టిన సేవలు లక్షలాది మందికి జీవనాది అయ్యాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ముఖ్యంగా విద్య, వైద్యం, తాగునీరుఈ మూడు రంగాల్లో బాబా చేసిన సేవలను

2 లో



# వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో..


# పౌర సేవకుల కీలకపాత్ర

- ❖ పన్ను ఎగవేత దారులను అరికట్టాలి ❖ చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలి
- ❖ 'వ్యక్తిగత శ్రేష్ఠత' కంటే 'జట్టు శ్రేష్ఠత' లక్ష్యం ❖ ఉపరాష్ట్రపతి పి.రాధాకృష్ణన్



2 లో

## చంద్రప్రభ వాహనంపై సిరులతల్లి




2 లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## మానవ రూపేనా చూసిన దైవమే సత్యసాయి బాబా

**◆ వసుదైక కుటుంబం భారతీయులకు మూలం ◆ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**పుట్టపర్తి, సూర్యవాస్తవం:** శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అనంతరం వేడుకల్లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారన్నారు, ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లు తన జీవనప్రయాణాన్ని సాగించి భగవాన్ సాయి సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారన్నారు,సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారు, 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన భిన్నంగా వ్యవహరించేవారన్నారు, 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు...అప్పుడే ఆయన సత్యనారాయణ రాజుగా పూర్వాసన వదులకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు, దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతిరస్తారు..శ్రీ సతస్యాయి మాత్రం ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నదివడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపేనా మనం చూసిన దైవమే సత్యసాయి బాబా, బాబా శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం అన్నారు, ల వ్ ఆల్, సర్వ్ ఆల్వ్..హెల్ప్ ఎవర్, హర్ట నెవర్ అని సత్యాసాయి బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారు,1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చిందన్నారు,




విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో అందుకున్నారు. ఆయన లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్, శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆద్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా...సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారన్నారు,విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు.దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదదుకుంటున్నారు..వారికి ఉచిత విద్య అందిస్తున్నారన్నారు,ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు.


దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారన్నారు,చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారన్నారు,సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందన్నారు,చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 క్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. ఆయన సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తు న్నానన్నారు, సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా, వసుదైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం అని పిలుపు ఇచ్చారు.

## చంద్రప్రభ వాహనంపై

# సిరులతల్లి



**తిరుచానూరు, సూర్యవాస్తవం:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన ఆదివారం రాత్రి అమ్మవారు వెన్న ముద్ద కృష్ణుడి అలంకారంలో చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. క్షీరసాగరంలో ఉద్భవించిన లక్ష్మికి చంద్రుడు సోదరుడు. పదహారు కళలతో ప్రకాశించే చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న లక్ష్మీ శ్రీనివాసులపై దేవతలు పుష్పవృష్టి కురిపిస్తారని తాళ్లపాక అన్నమాచార్యులు వర్ణించారు. అటువంటి చంద్రప్రభ వాహనంపై విహరించే తనను సేవించే భక్తులపై ఆ చల్లని తల్లి కరుణా కటాక్షాలు పుష్పవృష్టిలాగా వర్షిస్తాయి. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి చిన్న జీయర్‌స్వామి, టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు ఎం.శాంతా రామ్, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## మరో రెండు రోజులు వర్షాలు

**అమరావతి, సూర్యవాస్తవం:** ఆంధ్రప్రదేశ్‌ను వరుణుడు వీడడం లేదు. రాష్ట్రంలో ఎక్కడో అక్కడ వర్షాలు పడుతూనే ఉన్నాయి. దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ సోమవారానికి ఆగ్నేయ బంగాళాఖాతం ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. తదుపరి 48 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇది తుఫానుగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వివరించింది.నేడు సోమవారం ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించింది. ఈ మేరకు ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

# వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో..

# పౌర సేవకుల కీలక పాత్ర



(మొదటిపేజీ తరువాయి)

**గోరంట్ల, సూర్యవాస్తవం:** దేశ పురోభివృద్ధిలో సంపద సృష్టి, సంపద పంపిణీ రెండూ సమానంగా ముందుకు వెళ్లాలని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఉన్న నేషనల్ కస్టమ్స్ అకాడమీ (నాసిన్)ని ఆదివారం ఆయన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి సందర్శించారు. అక్కడ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలనుద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. వికసిత్ భారత్ 2047 నిర్మాణంలో పౌర సేవకులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. పన్ను ఎగవేతదారులను అరికట్టి, చట్టాలను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడేలా చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సంపద సృష్టి, జాతీయ పురోగతికి బలమైన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పన్ను ఎగవేతదారులను అరికట్టి, అలాంటి వారిని చట్టప్రకారం శిక్షించాలని దిశానిర్దేశం చేశారు. ప్రపంచం వేగంగా మారుతోందని, సాంకేతికత ప్రతిరోజూ అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి సమయంలో అధికారులు కొత్త అవసరాలను తీర్చడానికి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. మెరుగైన పారదర్శకత, పాలన కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చెయిన్ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకోవాలన్నారు. 2024లో పాలసముద్రంలో నిర్మించిన నాసిన్ ప్రాంగణం భారతదేశ కస్టమ్స్, జిఎస్‌టి, పరిపాలన, సామర్థ్య నిర్మాణానికి కేంద్రంగా అవతరించిందని పేర్కొన్నారు. 2026లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సేవలు ఎంతో గర్వించదగినవన్నారు. పౌర సేవల నియామకంలో 'యోగ్యత, సమగ్రత, న్యాయానికి సంరక్షకుడు'గా ఉండాలని, సమ్మిళిత అభివృద్ధి అవసరాన్ని గుర్తించుకోవాలని సూచించారు. దేశాభివృద్ధి ప్రయాణం సమ్మిళిత వృద్ధి చుట్టూ కేంద్రీకృతమై ఉంటుందన్నారు. సంస్థలు, దేశాలు సమిష్టి కృషి ద్వారానే నిర్మితం అవుతాయన్న విషయాన్ని గుర్తించుకోవాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వ్యక్తిగత శ్రేష్టత కంటే జట్టు శ్రేష్టతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రొబేషనర్లకు సూచించారు. దేశంలో దాదాపు 12 లక్షల మంది యుపిఎస్‌సి అభ్యర్థుల్లో ఏటా వెయ్యి మందిని మాత్రమే ఎంపిక చేస్తున్నారంటే, వారంతా ఎంత తెలివైనవారన్న విషయం తెలుస్తోందన్నారు. సమాజంలో అర్థవంతమైన మార్పు తీసుకురావడానికి అరుదైన అవకాశాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. గొప్ప శక్తితో గొప్ప బాధ్యత వస్తుందన్న విషయాన్ని మదిలో ఉంచుకుని అవకాశాన్ని దేశ సేవలో ఉపయోగించుకోవాలని ప్రొబేషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.





## సత్యసాయి బాబా

# ప్రజల్లోనే దేవుడిని చూసారు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యలో విప్లవం: కేజీ నుండి పీజీ వరకు ఉచితం పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడం ద్వారా బాబా ట్రస్ట్ లక్షలాది మంది జీవితాలను వెలుగులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వాలకు సరితూగే స్థాయిలో, మరికొన్ని సందర్భాల్లో వాటికి మించి సేవలను ట్రస్ట్ అందిస్తోందని అన్నారు. వైద్యంలో సాయిబాబా సేవలు ప్రాణాధారంగా ప్రభుత్వ వైద్య సేవలు అందని ప్రాంతాల్లో బాబా ఆసుపత్రులు అనేక మందికి ప్రాణదాయకమై మిలియన్స్ మంది జీవితాలను రక్షించాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కారణంగానే ఆయన ఈ రోజున ప్రజల్లో "ప్రాణమిస్తే దేవుడు" అనే స్థానాన్ని పొందారని చెప్పారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారాలు తెలంగాణలో పాలమూరు, ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం వంటి కరువు ప్రాంతాల్లో, ప్రభుత్వాలు కూడా సాధించలేని తాగునీటి సమస్యలను బాబా ట్రస్ట్ పరిష్కరించిందని ఆయన గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలపాటు తమిళనాడులోనూ బాబా సేవలు విస్తరించాయని తెలిపారు.ప్రపంచానికి చేరిన సేవా సందేశం "మానవ సేవే మాధవ సేవ" అనే బాబా సిద్ధాంతం కేవలం బోధనే కాదు, నమ్మకంగా, అమల్లోనూ నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. భారతదేశాన్ని దాటి 140 దేశాలకు బాబా సేవలు విస్తరించడాన్ని ఆయన విశేషంగా అభినందించారు.



### ప్రభుత్వం పూర్తి సహకారం

తెలంగాణ ప్రభుత్వం కూడా సాయిబాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. బాబా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు, ఆయన సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేయడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడ్పడుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి, భక్తులు మరియు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ముగించారు.

## పంటకు గిట్టుబాటు ధర లేక

# రాష్ట్రంలో రైతన్న ఆర్తనాదాలు

- పంటకు గిట్టుబాటు ధర లేక తోటలోనే రాలిపోతున్న చీనీ కాయలు
- అరటికీ మద్దతు ధర లేక పంట పొలాలలో వదిలేస్తున్న రైతన్నలు
- కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతన్నకు గిట్టుబాటు ధర కల్పించాలి





**పులివెందుల – సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వంలో రైతన్నలు కృంగిపోతున్నారు.రాష్ట్రంలో ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పెట్టిన పెట్టుబడులు కూడా రాక చిని రైతులు, అరటి రైతులు, ఉల్లి రైతులు ఉరి వేసుకునే పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం నాయకులు రైతును గాలికి వదిలేసి, అధికారంలోకి రాకముందు అవి చేస్తాం ఇవి చేస్తామని మాయ మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నారా చంద్రబాబు నాయుడు రైతులను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు చేతగాని అశ్రమర్థత పరిపాలన వల్లనే రైతులు ఈరోజు ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని వారంటున్నారు. గత ప్రభుత్వంలో రైతన్న కళ్ళల్లో ఆనందం కనిపించేదని టన్ను చీనీ కాయలు 50 వేల నుండి 60 వేల పైన ధర పలికాయని, అరటి 15000 నుండి 16000 ధర పలికేవని, ఉల్లి 2000 రూపాయల పైన ధర పలికేవని ఇప్పుడు వాటిని అడిగే నాధుడే కరువయ్యారని రైతన్నలు ఆవేదన వ్యక్తం చెపుతున్నారు. చీని కాయలకు ధరలు లేక తోటలోనే చెట్ల కింద చీనీ కాయలు రాలిపోతున్నాయని, అరటి ధర లేక పండించిన పంటను రైతులు పొలాలలోనే ఊరి బయట వదిలేస్తున్నారని, ఉల్లిగ రాలేక రైతుల పండించిన ఉల్లి పంటను సేద్యాలు చేసి తోటలలో అలానే వదిలేస్తున్నామని రైతన్నలు అంటున్నారు. ఎకరాకు లక్షల పెట్టుబడి పెట్టిన కనీసం వేల రూపాయలలో కూడా డబ్బులు రావడంలేదని వారు అంటున్నారు. పండించిన పంటను బయటికి తీసుకువెళ్లి మార్కెట్లో అమ్మాలంటే కనీసం కుళ్ళు కూడా వెళ్లడం లేదని వారు అంటున్నారు.రైతులు కష్టపడి పండించిన పంటలను కూడా ప్రభుత్వం కొనలేని పరిస్థితిలో ఉందంటే అది ప్రభుత్వం చేతగానితనమే అని రైతన్నలు అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతన్నలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గతంలో పంట నష్టపోతే ఇన్సూరెన్స్ వచ్చేది ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుకు ఎటువంటి న్యాయం జరగలేదు అని రైతన్నలు అంటున్నారు. రాజ్యంలో రాజు సరైనోడు అయితే ఆ రాజ్యంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని, ఈ రోజు రైతులు, ప్రజలు సంతోషంగా లేరు అంటే దానికి కారణం నూటికి నూరు శాతం ప్రభుత్వ విఫలమే అని రైతన్నలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వేడుకుంటున్నారు.

# రైతుల గోడు పట్టని కూటమి ప్రభుత్వం



**వేంపల్లి – సూర్య వాస్తవం:** వైకాపా, టిడిపి పార్టీలు రైతు దుష్మన్ పార్టీలని, కూటమి ప్రభుత్వానికి రైతుల గోడు ఏమాత్రం పట్టడం లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం కదిరి అసెంబ్లీ నియోజకవర్గం తలుపుల మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ టమోటా, ఉల్లి, పసుపు, అరటి, చీని, మిర్చి, పొగాకు, పసుపు ,పూలు ఇలా రైతులు పండించిన ఏ ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. సరుకు కొనేటందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు .అడిగే వారు లేరు. కొనేవారు లేరు. ఏమి చేయాలో దిక్కుతోచక రైతులు లబోదిబోమంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని కనీస మద్దతు ధరకు రైతులు పండించిన పంట ఉత్పత్తులను కొనాలి. కానీ దురదృష్టవశాత్తు కూటమి ప్రభుత్వం తన బాధ్యతను పూర్తిగా విస్మరించింది. మాటలు తప్ప చేతలు లేవు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. యూరియా కొరత తీవ్రంగా ఉంది. పంటల బీమా పథకం అడ్రస్ లేదు .పంట నష్టపరిహారం అరకొర మాత్రమే .అది కూడా సకాలంలో అందడం లేదు. సున్నావడ్డీ పథకానికి సున్నం పెట్టడం జరిగింది. పావలా వడ్డీ పథకానికి పాడె కట్టడం జరిగింది. పంచ పాండవులు మంచం కోల్లలా అన్నదాత సుఖీభవ పథకం తయారైంది 2024 – 25 సంవత్సరానికి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేశారు. ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అందులో 6000 రూపాయలు కోత కోయడం జరిగింది .7 లక్షల మేరకు లబ్ధిదారుల సంఖ్యలో కోతబడింది . ఇస్తున్నదికూడా మూడు కంతుల్లో రైతులకు ఏదో ఘనకార్యం చేసినట్లు రైతన్న నీకోసం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రైతులకు పంచ సూత్రాలు బోధిస్తుందట. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వట్టి మాటలు కట్టిపెట్టి రైతుల కోసం నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేపట్టాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ సమీయుల్లా, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు ఖాదరవల్లి, నల్లచెరువు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్, ఆలీ, బాబ్జాన్, బాబా, భాష, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు. స్వర్గీయ నాగార్జున కుటుంబ సభ్యులను పరామర్శించిన తులసి రెడ్డి వేంపల్లి కు చెందిన డ్రైవర్ నాగార్జున ఇటీవలనే స్వర్గస్తులయ్యారు. నాగార్జున సతీమణి శశికళను, బావమరిది రామకృష్ణను మిగతా కుటుంబ సభ్యులను ఆదివారం తలుపులలో తులసి రెడ్డి పరామర్శించారు.

# జనసేనపార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్

- కమిటీల నిర్మాణం, మార్పులపై దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం



**వేంపల్లి – సూర్య వాస్తవం:** జనసేనపార్టీ నిర్మాణం కోసం కమిటీల నియా మకం, మార్పుల పై ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర, కమిటీ నుంచి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేసిన తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అభినం దనలు తెలిపారు. ఇందులో బాగంగా ముఖ్య నేతలకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశాడ న్నారు.కార్యకర్తల మనోభావాలను దృ ష్టిలో పెట్టుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారన్నారు. జిల్లాల్లో పార్టీ బలోపేతంపై నా పలు సూచనలు చేశాడన్నారు. రాయలసీమ, మరీ ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి జిల్లా అయిన కడప జిల్లాలో కూడా పార్టీ బలోపేతానికి జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం బృందం అన్ని నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి కమిటీలు వేయడం ద్వారా పార్టీ చాలా బలోపేతమై పటిష్టంగా ఉంటుందని దాసరి రవిశంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా సత్యసాయి వేడుకలు



**పామిడి – సూర్య వాస్తవం:** సత్యసాయి స్ఫూర్తితో పామిడి సత్యసాయి సేవాసమితి ప్రజలకు అవసరమైన సేవలు కొనసాగించడం హర్షనీయమని పామిడి ప్రభత్వ వైద్యాశాల సువరింటెండెంట్ డాక్టర్ శివాకార్తీక్ రెడ్డి అన్నారు. సత్య సాయి శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సత్యసాయి సేవాసమితి ఏర్పాటు చేసిన కార్యక్రమం ఆయన పైవిధంగా తెలిపారు. ఈసందర్భంగా సేవ సమితి సభ్యులు శివరంగయ్య వాటర్ కూలర్, కేసుయాలిటీ తెరలు సభ్యులు నప్రభత్వ వైద్య శాల కు అందించి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు.తిరుపలయ్య, టి. ప్రకాష్, ప్రశాంతి నారాయణ సేవ చేశారు. ఒక సంవత్సరం నుండీ ప్రతి గురువారం అస్పత్రి రోగులకు అందిస్తున్న అన్నప్రసాద సేవ బాగుందని డాక్టర్ కిరణ్మయి తెలిపారు. తోలుత ఎర్ర లక్ష్మయ్య ఇంటి నుండీ సత్య సాయి చిత్ర పాటలతో నగర సంకీర్తన గవిస్తూ అస్పత్రి కి వచ్చారు. అనంతరం స్వామి జయంతి వేడుకలు కేక్ కోసి జరుపుకున్నారు. సమావేశానికి సమితి అధ్యక్షులు విశ్వనాధ్ అధ్యక్షత వహిస్తూ సత్యం, ధర్మం, శాంతి,ప్రేమ, సేవలు చేయాలన్న సాయి ఆశయాలు అందరు కొనసాగించాలని కోరారు.



## పలు వివాహ వేడుకలలో ఎమ్మెల్సీ

- నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై విజయ ఫంక్షన్ హాల్, బొల్లు శ్రీనివాస్ రాయల్ కుమార్తె వివాహ సందర్భంగా వధూవరులు నందిని, హిమధర్ లను శ్రీకర్ ఫంక్షన్ హాల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్నారెడ్డి బాలస్వామి రెడ్డి సోదరుడి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులు నిఖిల్ కుమార్ రెడ్డి, భవ్య శ్రీలను, ప్రొద్దటూరు రెడ్ల కల్యాణమండపం, టీచర్ చెన్నకేశవరెడ్డి కుమారుని వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులు రామకృష్ణ రెడ్డి, సౌమ్యల నూతన దంపతులను దీర్ఘ సుమంగళీభవ, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని జంటలను భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆశీర్వదించారు.

## ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. వేంపల్లెలోని గాంధీ రోడ్డులో నివాసం ఉన్న టిడిపి సీనియర్ మైనార్టీ నాయకుడు పూల బక్షు ఇటీవల మోకాలు అపరేషన్ చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు ఆదివారం ఆయన నివాసానికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నేతలు జబిబుల్లా, బాలకృష్ణారెడ్డి, వీరభద్ర, మహమ్మద్, జనసేనా నేత పోతిరెడ్డి చలపతిలు వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగాఆరోగ్య విషయాలపై పూల బక్షును అడిగి తెలుసుకున్నారు. వైద్యుల చెప్పిన సలహాలు తీసుకొని త్వరగా కొలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా సమితి గ్రామోత్సవం



**వేంపల్లి – సూర్య వాస్తవం:** సత్యసాయి సేవా సమితి ఊరేగింపులో పాల్గొన్న ఎంపీడీవో కులాయమ్మ పంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి తర్వాత ఆయన మాట్లాడుతూ సత్య సాయి సేవలు సామాన్యమైనవి కావు ప్రభుత్వాలు చేయాల్సిన పనులను కూడా చేశారు. అనంతరం జిల్లాలోని దాదాపు 750 గ్రామాలకు అందించిన శ్రీ సత్యసాయి త్రాగునీరు పథకం ఓ రికార్డు అప్పట్లోనే 300 కోట్లు ఖర్చు పెట్టారు. అలాగే శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుండె మెదడు కిడ్నీ కంటి శాస్త్ర చికిత్సలు ఒక రూపాయి లేకుండా చేస్తున్నారు గత 15 వేలల్లో ఈ రెండు ఆసుపత్రిలోనే 35 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందాయి. సత్యసాయి విద్యా వికాస్ వ్యవస్థ కింద భారత దేశంలో నూటికి పైగా పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రశాంతి నిలయంలో ఉన్న శ్రీ సత్యసాయి ఉన్నంత విద్యాసంస్థ ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి అని పేర్కొన్నారు.

## బ్రాహ్మణులును కించపరిచే వారిపై చర్యలు తీసుకోవాలి



**వేంపల్లి – సూర్య వాస్తవం:** డప్పు చంద్రయ్య వర్ధంతి సందర్భంగా గాయకుడు రమణ బ్రాహ్మణులను కించ పరుస్తూ పాటలు పాడారని ఇది. మంచి పద్ధతి కాదని వెంటనే గాయకుడు రమణ వారి కోరస్ బృందం పై చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పీవీయెస్ వి. ప్రసాదరావు ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. వర్ధంతి కార్యక్రమం లు జరుపుకోవడంలో తప్పు లేదని అయితే ఇంకొక వర్గాన్ని అందునా సమాజ శ్రేయస్సు కోరే బ్రాహ్మణ లను విమర్శించడం దారుణం అన్నారు. బ్రాహ్మణ వర్గం నుండీ ఎవరైనా విమర్శలు చేసి ఉంటే చెప్పాలని డిమాండ్ చేశారు. కులాల మధ్య చిచ్చు పెట్టే రమణ లాంటి వ్యక్తులు సమాజంలో వుండే అర్హత లేదన్నారు. ప్రజలను జాగృతం చేసే శక్తి పాటలకు ఉందని అటువంటి వృత్తి లో వున్నవారు అందరిని సమన్వయము చేసుకొని పోవాలి కానీ ఇలా నీచమైన పదాలు వాడాడని అందరు ఖండించాలని కోరారు.

## సెమీ ఫైనల్‌కి చేరిన కడప జిల్లా జట్టు



**పులివెందుల – సూర్య వాస్తవం:** 69 వ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 పోటీరాయందు కడప బాలుర, బాలికల జట్లు సెమీఫైనల్‌లో ప్రవేశించాయి. బాలుర జట్టు గోదావరిపై గెలుపొంది ప్రవేశించింది. అలాగే బాలికల జట్టు కృష్ణాజిల్లా పై గెలుపొంది సెమీఫైనల్ నందు ప్రవేశించినది. అలాగే ప్రకాశం బాలికల చెట్టు కర్నూలు పైన అనంతపురం బాలికల జట్టు విజయనగరం బాలికల బాలికల జట్టు పైన ఈస్ట్ గోదావరి జట్టు గుంటూరు పైన గెలుపొంది సెమీఫైనల్ చేరినవి. అలాగే విశాఖపట్నం బాలల జట్టు గుంటూరు పైన విజయనగరం బాలుర జట్టు శ్రీకాకుళం పైన ఈస్ట్ గోదావరి బాలుర జట్టు చిత్తూరు పైన గెలుపొంది సెమీఫైనల్‌లో ప్రవేశించాయి. రేపు ఉదయము సెమీఫైనల్ ఫైనల్స్ పోటీలు నిర్వహించబడును.

# దమ్ముంటే శశిభూషణ్ రెడ్డిని టచ్ చేయండి

### - బీసీలను గౌరవించే సంస్కృతి కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉంది




**పులివెందుల – సూర్య వాస్తవం:** గత 30 సంవత్సరాలుగా మా నాయకుడు శశి భూషణ్ రెడ్డి జాతీయ భావనతో పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తల వెన్నంటి ఉంటూ నేటికీ ఒక రైతు బిడ్డగా సాధారణ జీవితం గడుపుతూ పార్టీ కోసం నిస్వార్థ సేవ చేస్తున్నారు దమ్ముంటే మీలో ఎవరైనా మా నాయకుడిని ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేసి చూడండని పులివెందుల భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు నవీన్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా వారు మాట్లాడుతూ మీకు కావాల్సిన భోజన వసతులను మేమే ఏర్పాటు చేస్తాం కేవలం ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న మీరు అవినీతి ఊబిలో కూరుకుపోయారు. అనేది జిల్లా ప్రజలందరికీ విధితమే. మీ నాయకుడి కుల ప్రస్తావన మేము ఏనాడు తీసుకురాలేదు కేవలం బాధ్యతాయుతమైన గౌరవప్రదమైన ప్రథమ పౌరుడి స్థానంలో ఉండి అవినీతికి కొమ్ము కాసారనేటటువంటి విషయంలో మాత్రమే మాట్లాడడం జరిగింది .అరటి రైతుల నుంచి మీరు దౌర్జన్యంగా కమిషన్లు తీసుకుంది నిజం కాదా? చీని రైతులను మోసం చేసింది నిజం కాదా ఆఖరికి చికెన్, కోడిగుడ్ల వ్యాపారంలో కమిషన్లకు కక్కుర్తి పడినారనేటటువంటిది వాస్తవం. ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పులివెందుల ప్రజలు మిమ్మల్ని ఆదరించి పట్టం కట్టినా కూడా ప్రజల కనీస అవసరాలు పట్ల మీరు బాధ్యతాయుతంగా ప్రవర్తించారా లేదా అనేది అందరికీ తెలిసిందే. అలాగే పులివెందుల చుట్టుపక్కల ఉన్నటువంటి జాతీయ రహదారులు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం తద్వారా పులివెందుల రూపురేఖలు ఏ స్థాయిలో మారాయో ప్రజలందరికీ తెలిసిన విషయమే. కేంద్రం అందించిన సహకారంతోనే నేడు పులివెందు లలో లెక్కలేనని అభివృద్ధి పనులు జరిగాయ అనేటటువంటిది వాస్తవం కాదా అని అడిగారు. మీలాగా పాడా పేరుతో అవినీతితో సంపాదించుకున్న డబ్బు విషయం ప్రజలకు తెలియదా అని అనుకుంటున్నారా..? మట్టి, ఇసుక, నీరు, ఖనిజాలు ఇలా పంచభూతాలను స్వాహా చేశారనేది వాస్తవం కాదా ప్రభుత్వ భూముల ఆక్రమణల్లో మీరు ఆక్రమించుకున్న భూముల గురించి గుట్టు విప్పాలా ? లింగాల మండల బిజెపి యువ నాయకుడు విష్ణు యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత జీవనాన్ని సాగిస్తూ ఇప్పటికీ కార్యకర్తలు మనసులో గౌరవ స్థానం ఉందమ్మా నాయకుడిని విమర్శించేంత స్థాయి మీకు ఉందా అభివృద్ధి గురించి మీకు తెలియాలంటే మీ అధ్యక్షుడే చెప్పగలడు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను కూడా వినియోగించకుండా కొన్ని మురీ గిపోగా ఉపయోగించిన వాటిలో కక్కుర్తి తో కమిషన్లు తీసుకొని అభివృద్ధిని కుంటూ పడేటట్లు చేసిన విషయము ప్రజలకు తెలుసు. బిజెపి యువమోర్చా జిల్లా కార్యదర్శి వాజ్పాయ్ నాయుడు మాట్లాడుతూ బీసీలను గౌరవించే సంస్కృతి కేవలం భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉంది మా ప్రియతమ ప్రధాని బిసి అనే విషయం మీకు తెలియదా మా రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్ ఒక బీసీ అన్న విషయం తెలియదా ?ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్నటువంటి మంత్రివర్యులు మా సత్య కుమార్ ఒక బీసీ కాదా అసలు మీకు దమ్ము ధైర్యం ఉంటే ఒక బీసీని మీ పార్టీ అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టగలరా ఒకసారి మీ అధ్యక్షుడిని అడిగి ప్రయత్నం చేసి చూడండి ఇప్పటినుంచి మీ అవినీతి భాగవతాలను ఒక్కొక్కటి బయటకు తీస్తున్నాం కాచుకోండి.

# బీసీల జోలికి వస్తే ఖబడ్దార్

### - నాగేశ్వరరావు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, డీసీఎంఎస్ చైర్మన్



**డోన్ – సూర్య వాస్తవం:** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో జీవో నెంబర్ 46 విడుదలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ముఖ్య నాయకులు పాల్గొని జీవో నెంబర్ 46 విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య, వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు నిర్వహించడానికి ఎస్సీ ఎస్టీ బీసీలకు 50 శాతం లోపు రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 46 లో బీసీలకు పచ్చి దగా చేసి, ఒకవైపు హైకోర్టు వాదనలు వినిపించడానికి గడువు ఉన్నప్పటికీ ఆ దిశగా నిబద్ధత చర్యలకు ఉపక్రమించాల్సిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తేసి జీవోను విడుదల చేయడం మోసం. అంతకుముందు క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ బిసి వ్యతిరేక చర్యలకు నిదర్శనం. 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని అందుకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ఇన్నాళ్లుగా చెప్పింది కేవలం మభ్యపెట్టడం కోసం. ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా బిల్లు 3 మరియు బిల్లు 4ను రూపొందించి రాష్ట్ర చట్టసభలలో ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. ఆ బిల్లులు ఏ దశలో ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈనెల 20వ తేదీ నా డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందంటూ ఆ నివేదిక ఆధారంగా జీవో నంబర్ 46 ను విడుదల చేస్తున్నట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. గతంలో డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధారంగానే రిజర్వేషన్ల శాతంను స్వీకరించి బిల్లు 3, బిల్లు 4 లను రూపొందించడం రాష్ట్ర అసెంబ్లీ మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అలాంటప్పుడు మళ్లీ కొత్తగా ఈనెల 20వ తేదీన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చింది అని పేర్కొంటూ కొత్తగా 50% లోపు అన్ని వర్గాల రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని చెప్పడం ఈ ప్రభుత్వం యొక్క అనేకతను బట్టబయలు చేస్తున్నది. వర్తమాన స్థితిగతులను అనుగుణంగా రాజకీయ వెనుకబాటు ధనమునకు సమగ్రంగా అధ్యయనం చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. అయితే ఆ దిశగా డెడికేటెడ్ కమిషన్ కృషి చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు రూమ్లలో కూర్చొని హిస్టరీలో నివేదికలు తయారు చేసి బీసీల జీవితాలను ఉన్నత రాజకీయ అవకాశాలను ఈ ప్రభుత్వం కోల్పోయేలాగా కుట్ర చేసింది. ప్రభుత్వం చేసిన సెఫిక్ సర్వే కూడా పూర్తిగా తప్పు తప్పులమయం అందులో బీసీల జనాభాను తక్కువ చేసి చూపించారు. ఈ సెపెక్ట్ సర్వే చట్టబద్ధం న్యాయబద్ధం కాదు కోర్టులలో నిలబడదు దీనిని ఆధారంగా తీసుకొని నిర్ణయాలు పూర్తి మోసపూరితమైనవి. కావున జీవో నెంబర్ 46 ని వెంటనే ఉపసంహరించుకోవాలి లేనియెడల బీసీలు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేసే అన్యాయంపై పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేశారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శనీయం

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చూపిన సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చూపిన సేవా మార్గం సమాజంలోని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పేర్కొన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీటి సౌకర్యం అందడంలో సాయిబాబా గారు చేసిన కృషి మరిచిపోలేనిదన్నారు. అందరినీ ప్రేమించాలి అందరికీ ఉదార భావంతో సేవాందించాలి అని ఆయన చెప్పిన నినాదాన్ని అందరూ పాటించాలని సూచించారు. పుట్టపర్తి లో జన్మించిన శ్రీ సత్యసాయి బాబా గారు ధర్మం అహింస ప్రేమ మార్గాలను ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. ఆయన పుట్టపర్తి లో ఏర్పాటు చేసిన విద్యాసంస్థలు మరియు ఆసుపత్రులు ప్రపంచానికి ఆదర్శమన్నారు. జాతి మతం దేశం అనే భేదాలు లేకుండా ప్రపంచాన్ని ఏకం చేసిన మహానుభావుదన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఎన్జీవోల ప్రతినిధులు శ్రీ సత్యసాయి బాబా జీవితంలోనికి ముఖ్య విషయాలను తెలియజేశారు. అనంతరం సాయిబాబా భక్తులు ఆయన భజనలను చేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగభూషణం, ఎన్జీవోల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణం కాపాడిన పామిడి పోలీస్ స్టేషన్ సిబ్బంది



**పామిడి - సూర్య వాస్తవం:** గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామానికి చెందిన రాచూరి రాజు అనే వ్యక్తి కుటుంబ కలహాలతో జీవితం పైన విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని ఉద్దేశంతో ఫినాయిల్ తాగీ వారి బంధువులకు సమాచారం ఇవ్వగా వారి బంధువులు పామిడి పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించారు. వారు వెంటనే పామిడి పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రవి ప్రసాద్ ఉత్తర్వులు మేరకు పామిడి పోలీస్ స్టేషన్ సిబ్బంది జమీందారు రామాంజనేయులు కానిస్టేబుల్స్ రవీంద్ర, ఇమ్రాన్ తక్షణమే స్పందించి సాంకేతికత సహాయంతో సదరు వ్యక్తి ఫినాయిల్ తాగి అపస్మారుక స్థితిలో పడి ఉన్న ప్రదేశాన్ని కనుగొని అతన్ని పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించి అతడిని బంధువులకు అప్పగించడం జరిగింది.

## 29 వార్డులో రోడ్డు సమస్యకు పరిష్కారం



**కదిరి - సూర్య వాస్తవం:** పట్టణంలోని 29 వ వార్డులో గత పాలకుల నిర్లక్ష్యానికి వార్డు ప్రజలు ప్రతిరోజు సమస్యల వలయంలో కూరుకు పోయి, అభివృద్ధి పనులు ఆగిపోయి, నా నా ఇబ్బందులు పడుతున్న సమయంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు, ఈ సందర్భంగా 29వ వార్డు అబ్దుల్ కలాం వీధి లో ప్రజలు ఆనందంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ నిరంతర కృషి ద్వారా అధికారులతో సమావేశమై పనులు ఆరంభం నుండి ముగింపు వరకు పర్యవేక్షిస్తూ అభివృద్ధి పనుల కోసం నిరంతరం కృషి చేశారు. అనంతరం వార్డు ప్రజల్లో అందరూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాసిం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇమ్రాన్ కైఫ్, ప్రధాన కార్యదర్శి అజీముల్లా, అర్బాజ్, రియా గ్రాఫిక్స్ ఇమ్రాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక - సాహిత్య పోటీలకు ఏర్పాట్లు



**పులివెందుల - సూర్య వాస్తవం:** పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో జరగబోతున్న మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలను ఏర్పాట్లను సమీక్షించిన విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ రామచంద్ర రావుబిఏర్పాట్లను సమీక్షించరు. పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర,సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడనున్నాయి అని విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి. రామచంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి. రామచంద్ర రావు 23 ఆదివారం కళాశాలలో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొనబోతున్నాయి అని తెలిపారు. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను విద్యార్థి వ్యవహారాల డీన్ కు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ వివరించారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి, అతిథిగా అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ.మణి విచ్చేయనున్నారు అని తెలియజేశారు. కావున ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను కూడా సమీక్షించారు. ఈ క్రీడా, ఆటల పోటీల సంబంధించిన కమిటీలు అయినటువంటి ఫుడ్, రవాణా, వేదిక అలంకరణ, స్పోర్ట్స్, వసతి గురించి చేసిన ఏర్పాట్లను సమీక్షా సమావేశంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థి వ్యవహారాల డీన్ జి. రామచంద్ర రావు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, విశ్వవిద్యాలయ పర్యవేక్షకుడు డాక్టర్ ఆర్. రవికాంత్ రెడ్డి, కళాశాల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, పీడి డాక్టర్ రాజశేఖర్, పులివెందుల కళాశాల అధ్యాపకులు, అందుబాటులో ఉన్న వివిధ కళాశాలల స్టూడెంట్ ఆక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# విమర్శలు మాని అభివృద్ధి చేసి చూపించాలి

- రాష్ట్రంలో అన్నదాతల ఆర్తనాదాలు - అన్నదాతల ఆర్తనార్ధాలు పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వంలో కుంగిపోతున్న రైతన్నలు - హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం - ప్రజా దర్బార్‌లో ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** రాష్ట్రంలో అన్నదాతల ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వంలో రైతన్నలు కుంగిపోతున్నారని, అన్నదాతల ఆర్తనాధములు పట్టించుకోని కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను ఇంతవరకు ఇంకా కొన్ని నెరవేర్చకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో రైతన్నల ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని, రైతుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు. రైతన్నలు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కనీసం పెట్టుబడులు కూడా రాక రైతన్నలు ఆత్మహత్యలు శరణ్యం అంటున్నారని అయినా కూడా ప్రభుత్వం నిమ్మకు నీరక్కినట్లు వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. కూటమి నాయకులు విమర్శలు చేయడానికి తప్ప అభివృద్ధి చేసి చూపించడంలో విఫలమయ్యారన్నారు. జగనన్న కాలనీ లో ఉన్న రూములను త్వరితగతిన పూర్తి చేసి పేద ప్రజలకు అందించాలన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయడం దారుణం అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింప జేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో శరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

# మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు







**వేంపల్లి - సూర్య వాస్తవం:** ఈవో నాగభూషణ్ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు మాంసం దుకాణాలపై వేంపల్లిలో ఆకస్మిక దాడులు నిర్వహించడం. ప్రత్యక్షంగా 8 గొర్లను చనిపోయిన వాటిని అలాగే ఫ్రిడ్జ్ లో నిలువ ఉంచిన మాంసాహారాన్ని కల్తీ చేసి అమ్ముతూ ఉండడం గమనించిన ఈవో నాగభూషణ్ రెడ్డి వాటిపై దాడి నిర్వహించి చెడిపోయిన మాంసాహారాన్ని నడిరోడ్డుపై వేసి పెట్రోల్ పోసి నిప్పుటించారు. సందర్భంగా మాంసం కొనుగోలుదారులు సమిష్టికా ఏకమై తరచూ ఇలాంటి దాడులు నిర్వహించకపోతే వేంపల్లిలో ఆంత్రాక్స్ లాంటి వ్యాధి ప్రభలే అవకాశం ఉందని దయవుంచి ఇలాంటి దాడులు తరచూ నిర్వహిస్తూ ఉండాలని ప్రజలు తెలిపారు. ఈ దాడులపై ఈవో చేస్తున్న చర్యలను ప్రశంసించారు. పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# 3617 మందికి విపిఆర్ నేత్ర సేవలు

**- 58శాతం మందికి కంటి అద్దాల అందజేత**
**- వందలాది మంది ప్రజల కంటిచూపును మెరుగు పరుస్తున్న విపిఆర్ నేత్ర**



**నెల్లూరు - సూర్య వాస్తవం:** పేద ప్రజల కంటిచూపు మెరుగుపరిచే క్రతువులో విపిఆర్ నేత్ర బస్సు విశేష సేవలు అందిస్తోంది. నవంబర్ 3న ప్రారంభించిన నాటి నుంచి 22 వ తేదీ వరకు వరికుంటపాడు మండలంలో 18 పంచాయతీల్లో విపిఆర్ నేత్ర సేవలు పూర్తికాగా 3617 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో అత్యంత కచితత్వంతో పరీక్షలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ వారి చూపును మెరుగుపరుస్తోంది. వరికుంటపాడు మండలంలో మొత్తం 24 పంచాయతీలు పంచాయతీల్లో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఇప్పటివరకు పరీక్షలు నిర్వహించిన పంచాయతీల్లో 3617 మందిలో 2096 మందికి అనగా 58 శాతం మందికి కంటి అద్దాలు అందజేశారు. విపిఆర్ నేత్ర సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఎక్కడ ఎలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. స్థానిక నాయకుల నుంచి అలాగే ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుండటంతో సిబ్బంది కూడా అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నారు. నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ చూపును మెరుగుపరిచే విపిఆర్ నేత్రను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. కృష్ణంరాజుపల్లి పంచాయతీలో విపిఆర్ నేత్ర బస్సు ను ఏర్పాటు చేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారు. పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

# ఘనంగా ముగిసిన జిందేషా మదార్ షావలి ఉరుసు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లెలోని బిడ్డాల మిట్టలోని పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన హజ్రత్ జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జిందేషా మదార్ షావలి ఉరుసును దర్గా కమిటి సభ్యులు నిర్వహించారు. శనివారం రాత్రి జరిగిన జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవంలో
ఖవ్వాలీ పోటిలు తాబ్ రేజ్ ఖాదిరీ, తాహసీనా తాజ్ మధ్య రసవంతంగా, పోటాపోటీగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఉరుసు మహోత్సవంలో ఎక్కువ సంఖ్యలో మహిళాలు హజరై జిందేషా మదార్ షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఉరుసులో ఆయా రకాల వస్తువులకు చెందిన దుకాణాలు ఏర్పాటు చేయడంతో మహిళాలు ఆయా వస్తువులను కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. దర్గా ఆవరణం అంతా మహిళాలు, చిన్నారులు, యువతతో కిక్కిరెక్కింది. ఎడాదికి ఒక సారి జరిగే ఉరుసుకు వేంపల్లె మండలంలో ఉన్న చూట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అందరూ ఉరుసుకు రావడంతో
కోళాహలంగా మారింది. ఒక ప్రక్క జడివాన కురుస్తున్న జాయింట్ వీల్ లకు చెందిన ఊయల్లో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కూర్చోని ఊగడం జరిగింది. ఉరుసు మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిఐ నర్సింహులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అలాగే ఉరుసు మహోత్సవానికి విచ్చేసిన టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలకృష్ణారెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి లను దర్గా కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటి సభ్యులు పీరా సాహెబ్, ఫయాజ్ బాష, చాంద్ బాషా, మదార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కర్నూలులో మరో ఘోర బస్సు ప్రమాదం

**- సీటు మారినందుకు ఓ ప్రాణం దక్కింది - మరో ప్రాణం పోయింది**

**నంద్యాల - సూర్య వాస్తవం:** మైత్రి ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ బస్సు ఏపీలోని నంద్యాల జిల్లాలో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇద్దరు ప్రయాణికులు మృతి చెందగా.. మరో 15 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుంచి పాండిచ్చేరి వెళ్తున్న మైత్రి ట్రావెల్స్ బస్సు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం పేరాయి పల్లి మిట్ట దగ్గర జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. సరిగ్గా అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో లెఫ్ట్ సైడ్ లారీ ఆగి ఉంది. బస్సులో ఉన్న ప్రయాణికుడు వాష్ రూమ్ వెళ్లాలని అడగడంతో సరిగ్గా లారీ వెనుక బస్సు ఆగింది. ప్రయాణికుడు దిగగానే వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన లారీ బస్సును ఢీకొంది. ముందు ఉన్న బస్సును లారీ డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో రెండు లారీల మధ్యన బస్సు ఇరుక్కుపోయింది. బస్సులో వెనుక వైపున ఉన్న ఎఫ్ ఫోర్ అండ్ ఎఫ్ సిక్స్ బెర్త్‌లో ఉన్న బద్రీనాథ్, హరిత అనే ఇద్దరు మృత్యువాత పడ్డారు. వాస్తవానికి హరిత ఎఫ్2 లో ఉండాల్సి ఉంది.. ఎఫ్ ఫోర్ లో నరసింహారెడ్డి అనే ప్రయాణికుడు ఉన్నాడు.. అయితే.. బస్సు ప్రయాణం మొదలైన అనంతరం.. హరిత ఎఫ్2 నుంచి షిఫ్ట్ అయింది.
ఈ ఘటనలో నరసింహారెడ్డి ప్రాణాలు దక్కించుకోగా.. హరిత మాత్రం ప్రాణాలు కోల్పోయింది. ఎఫ్ ఫోర్ అండ్ ఎఫ్ సిక్స్ ఒకే బెర్త్. ఈ బెర్త్ లో ఉన్న ఇద్దరు బద్రీనాథ్, హరిత మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వీరిద్దరూ హైదరాబాదు ఉప్పల్ లో బస్సు ఎక్కారు. వీరిద్దరూ ఎవరు.. ఏం చేస్తుంటారు ఎక్కడి వారు అనే వివరాలు ఒక పూర్తిగా తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ప్రయాణికులకు సంబంధించిన పూర్తి సమాచారం కొరకు 9121101166 నెంబర్ కు సంప్రదించాలని కోరారు. లారీ బలంగా ఢీకొట్టడంతో బస్సు పూర్తిగా డ్యామేజ్ అయింది.
గాయపడిన బాధితులను నంద్యాల ఆర్లగడ్డ ప్రభుత్వాసుపత్రులకు తరలించారు. ప్రమాద స్థలాన్ని నంద్యాల ఎస్పీ సునీల్ శరన్, డీఎస్పీ ప్రమోద్, సీఐ మురళీధర్ రెడ్డి పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## ఓదివీడులో శ్రీ రామ పర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపు ప్రారంభం

**- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు**



**అన్నమయ్య బ్యూరో - సూర్యవాస్తవం:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని వీరబల్లి మండలం ఓదివీడు గ్రామం కాస్పా లోనీ గిరిజ కాంప్లెక్స్ నందు శ్రీరామ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు జిగిలి రమేష్ డీలర్ తో కలసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఫెర్టిలైజర్ షాపులో రైతుకు సంబంధించిన అగ్రికల్చర్, ఆర్టికల్చర్ సంబంధించిన అన్నిరకాల మందులు యూరియా, పాస్పేట్ మాషాపు నందే దొరుకుతాయి అని డీలర్ జగిలి రమేష్ తెలిపారు. రైతులందరూ దూరప్రాంతాలకు వెళ్ళి బయట పోయి ఇబ్బందులు పడకుండా అందుబాటులో ఉండబడినటువంటి షాపులో రైతుకు అనుకూలించిన సమయంలో ప్రతి ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా ఈ షాపు నందు సరసమైన ధరకు కొనుగోలు చేయవచ్చున్నారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రైతుసంఘం నాయకుడు వంగిమల్ల రంగారెడ్డిని డీలర్ జగిలి రమేష్ దుశ్శాలువతో సన్మానించారు. ఈ సమావేశానికి మండలం లోని చుట్టుప్రక్కల గ్రామాల రైతులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భముగా రైతులతో ముఖాముఖి సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ రైతుల హక్కులు సాధించుకోవడానికి గ్రామస్థాయి నుంచి గ్రామ కమిటీలు మండల కమిటీలు నియోజవర్గ కమిటీలు, జిల్లా కమిటీలు వేసుకుని రైతుల అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. రంగస్థల కళాకారులు తుమ్మల హరినాథ్, రిటైర్డ్ లెక్చరర్ జేగిలిరామచంద్ర, అధ్యాపకులు జగిలి సాంబశివయ్య, రాజశేఖర్ సుధాకర్, రైతులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా ఫరూఖ్ షిబ్లీ నియామకంపై హర్షం

**- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనార్టీలు**



**రాయచోటి - సూర్య వాస్తవం:** జగన్ పాలనకు వ్యతిరేకంగా, టీడీపీ పార్టీలో ప్రాధమిక సభ్యత్వం లేకపోయినా అధికారంలోకి రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఎటువంటి లాభాపేక్ష లేకుండా, పదవులు ఆశించకుండా కేవలం ఆంధ్రరాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కొరకు వీరోచితంగా 5 సంవత్సరాల పాటు విశ్రాంతి లేకుండా పోరాడిన మైనారిటీ నాయకుడు ఎవరు అంటే సమాధానం పార్టీలకు, ప్రజా సంఘాలకు అతీతంగా నిస్సందేహంగా వినబడే ఒకే ఒక పేరు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ అని చెప్పవచ్చును.ఎన్నికల ముందు అన్యాయంగా అక్రమంగా ప్రశ్నించినందుకు ఎడా పెడా ఫరూక్ షిబ్లీ పై గత ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తే ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత కోర్టు కేసుల వాయిదాల కు తిరుగుతున్న ఆయన కష్టాలను, త్యాగాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం సిబ్లి కు రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ పదవి లభించడం తో రాష్ట్రంలో మైనార్టీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఫారూక్ షిబ్లి కు చైర్మన్ పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, పదవి రావడానికి సహకరించిన మంత్రి నారా లోకేష్ బాబు, మైనార్టీ మంత్రి ఎల్.ఎం.డిఫారుక్ లకు, పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు కృతజ్ఞతాభి వందనములు తెలియజేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కి అండగా ఉంటామని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మెహరా అనాధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** చిట్టమూరు మండలం లోని మొలకలపూడి గ్రామంలో ఉన్న మెహర అనాధా శ్రమంలో నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య పర్యవేక్షణలో, డాక్టర్ నీలిమ ప్రియదర్శిని వైద్య సేవలు అందించారు. శిబిరంలో సుమారు 50 మంది అనాథలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో మానసిక వికలాంగులు అధికంగా ఉండటంతో, వారికి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని నాగూరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ నీలిమా ప్రియదర్శినికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ నీలిమ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో సంతృప్తినిచ్చేదని పేర్కొన్నారు. పెద్ద వైద్య సమస్యలు ఉన్నవారిని తమ క్లినిక్‌కు తీసుకెళ్లి పూర్తి చికిత్స అందించడానికి ఆసుపత్రి తరఫున సహకారం ఉంటుందని చెప్పారు. రోటరీ క్లబ్ కార్యక్రమాలకు నిరంతరం మద్దతు అందిస్తామని తెలిపారు. రోటరీ కోస్టల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ వాసు గౌడ్ మాట్లాడుతూ, మూడు జిల్లాల్లో నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొందని అభినందించారు. అన్ని కార్యక్రమాలలో క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని ప్రశంసించారు. తరువాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ నాగూరయ్య, సెక్రటరీ బట్టా సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, రామమోహన్, హరిబాబు, శంకర్లాల్, కె.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మోడీని ప్రత్యర్థులు గెలిపిస్తున్నారు !

2019 ఎన్నికల తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ ఓ ఇంటర్వ్యూలో చెప్పిన మాట ఇది. కేజ్రీవాల్ మోడీ అభిమని కాదు. కానీ ఎన్నికల ఫలితాలను చూసి ఆయనకు అలా చెప్పాలని అనిపించింది. ఇప్పటికి ఆరేళ్లు గడిచాయి. ఎన్నో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్ ఎన్నికలూ జరిగాయి. కానీ అరవింద్ కేజ్రీవాల్ చెప్పింది మాత్రం తప్పు కాలేదు. ఇప్పటికీ మోదీని ఎవరూ ఓడించలేకపోతున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సాధారణ రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారికి బీజేపీ, నితీష్ కూటమి గెలుస్తుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే అక్కడ 20 ఏళ్లులో మధ్యలో కొద్ది రోజులు తప్ప అంతా నితీష్ కుమారే సీఎంగా ఉన్నారు. అంతకు ముందు ఎప్పుడో ఏడేళ్ల పాటు సీఎంగా చేసిన లాలూ ప్రసాద్ యాదవ్ జంగిల్ రాజ్ ను గుర్తు చేసి.. ఆయనను ఇరవై ఏళ్లుగా ఓడిస్తున్నారు. కానీ ఇరవై ఏళ్ల పాటు బీహార్ .. దేశంతో పాటు ముందుకు పోలేదని అక్కడి ప్రజలు వలస బాటలో ఉండి.. ఇతర రాష్ట్రాల్లో దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని మాత్రం గుర్తించడం లేదు. ఇరవై ఏళ్లలో చాలా రాష్ట్రాలు ముందుకెళ్లాయి. కానీ బీహార్ ప్రజలు మాత్రం ఆయా రాష్ట్రాల్లో కూలీ పనులు చేసుకోవడానికే ఉపయోగపడుతున్నారు. ఎందుకు బీహార్ మారడం లేదని ప్రజలు ప్రశ్నిస్తారని ..నితీష్ కుమార్ ను తరిమేస్తారని అనుకున్నారు. కానీ జరిగింది వేరు. తిరుగులేని మెజార్టీతో బీజేపీ, జేడీయూ కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలను చూసి అందరూ మరోసారి మోడీ జయహో అంటున్నారు. ఆయనను ఓడించే లీడర్ లేడని.. ఆయనకే విసుగు వచ్చి రిటైర్మెంట్ తీసుకుంటేనే ఇతరులకు అవకాశం వస్తుందని విశ్లేషిస్తున్నారు. జరుగుతున్న రాజకీయాలను.. వస్తున్న ఫలితాలను చూస్తే.. కేజ్రీవాల్ అభిప్రాయంతో విభేధించేవారు దాదాపుగా ఉండరు.నరేంద్రమోడీ ఎలా గెలుస్తున్నారు? ఇది చాలా మందికి అర్థం కాని విషయం. ఖచ్చితంగా ఓడిపోతారనుకున్న చోట్ల గెలుస్తున్నారు. గెలుస్తారని అనుకున్న చోట్ల ఇంకా బీభత్సంగా గెలుస్తున్నారు. అలాగని ఆయనకు గెలుపులే కాదు కొన్ని పరాజయాలూ ఉన్నాయి. అవి ఆయన ఇమేజ్ ను ఏ మాత్రం తగ్గించడం లేదు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతీయ జనతా పార్టీకి తిరుగులేకుండా పోయింది. ఒకప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ ఇప్పుడు అంతటా విస్తరించింది. బెంగాల్ లాంటిచోట్ల కూడా పాతుకుపోయిందంటే.. ఇక తెలంగాణ ఓ లెక్క లేదు. 2014 మే 26న నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్నీ తిరుగులేని విజయాలే వచ్చాయి. 2022 గుజరాత్‌లో 156 సీట్లతో 'ఎవర్-విన్నింగ్' రికార్డ్, 2024 మహారాష్ట్రలో 132 సీట్లతో 88% స్ట్రైక్ రేట్ మోడీ హయాంలో బీజేపీ అసెంబ్లీల్లో రికార్డుల సృష్టించింది. 2017లో జఖలో 312 సీట్లు సాధించింది. 2018లో ఓఖ, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో మెజారిటీలు. 2019లో కాంగ్రెస్‌ను దాటి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా మారింది. గుజరాత్‌లో 3 ముఖ్యమంత్రులు మారినా 156 సీట్లు వచ్చాయి. మరోసారి గుజరాత్ లో ఎన్నికలు జరిగినా బీజేపీనే గెలుస్తుంది. మరో పార్టీ గెలిచే అవకాశం లేదు. ఎందుకంటే అక్కడ ప్రత్యర్థి ఎదగడం లేదు. ఒక్క గుజరాత్ కాదు.. చాలా రాష్ట్రాల్లో బీజేపీని మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారు కానీ.. ప్రత్యామ్నయంగా ఉన్న పార్టీలకు అసలు చాన్స్ రావడం లేదు. అలాంటి రిస్క్ తీసుకోవాలని ప్రజలు అనుకోవడం లేదు.

బీజేపీ, మోడీ ఇలా ఎందుకు గెలుస్తున్నారంటే.. దానికి ప్రధాన కారణం?మోదీకి ధీటైన నేత లేకపోవడం మాత్రమే కాదు?విపక్షాల్లో సరైన ఐక్యత లేకపోవడం కూడా. కేజ్రీవాల్ చెప్పినట్లుగా ఆయన వ్యతిరేకులు కూడా ఆయనను గెలిపించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. సాయం చేస్తూ ఉంటారు. కాకపోతే నేరుగా కాదు.. వారి చేతకాని తనం, అనైక్యత వల్ల. 2014లో బీజేపీ ఒంటరిగా 282 సీట్లు, 2019లో 303 సీట్లు, 2024లో కూటమితో 293 సీట్లు గెలుచుకోగలిగినప్పుడు కాంగ్రెస్-నేతృత్వంలోని యూపీఏ 2014లో 44 సీట్లకు, 2019లో 52 సీట్లకు పరిమితమైంది. 2024లో ఎఔఆఎం కూటమి 234 సీట్లు సాధించినా, ఒక్క రాష్ట్రంలో కూడా బీజేపీని పూర్తిగా తుడిచిపెట్టలేకపోయింది. అసెంబ్లీ పరంగా కూడా అంతే. ఉత్తరప్రదేశ్‌లో 2017లో 312 సీట్లు, గుజరాత్‌లో 2022లో 156 సీట్లు, మహారాష్ట్రలో 2024లో 132 సీట్లు ఈ రికార్డులు సృష్టించినప్పుడు విపక్షాలు విడివిడిగా పోటీ చేశాయి. కలసి పోటీ చేసినా వారి మధ్య ఐక్యత లేదు. , ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ-కాంగ్రెస్ కూటమి 2022లో కూడా బీజేపీని ఆపలేకపోయింది. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో రీజనల్ పార్టీలు బలంగా ఉన్నా, జాతీయ స్థాయిలో ఒకే నినాదం, ఒకే నాయకత్వం లేకపోవడం బీజేపీకి లాభించింది. అందుకే "బీజేపీ గెలవడం కంటే విపక్షాలు ఓడిపోతున్నాయి" అని ఎక్కువగా అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీ యంత్రాంగం, ఆర్ఎస్ఎస్ నెట్‌వర్క్, కార్పొరేట్ ఫండింగ్, మీడియా డామినెన్స్, ఎజెన్సీల వినియోగం ? ఇవన్నీ కూడా విపక్షాలను బలహీనపరుస్తున్నాయి. అలాగే విపక్షాలు తమ ఇంటర్నల్ గొడవలు, నాయకత్వ సంక్షోభం, స్థానిక-జాతీయ వ్యూహాల మధ్య అంతరం తొలగించుకోలేకపోవడంతో.. మోదీ పని సులువు అవుతోంది.విపక్షాల బలహీనత ఎక్కువే. కానీ మోదీ పాలనా విజయాలను తక్కువ చేయలేం. దేశానికి రాచపుండులా పట్టి పీడిస్తున్న సమస్యలకు ఆయన సులువుగా పరిష్కారం చూపించారు. స్వాతంత్ర్యం వచ్చిన 77 ఏళ్లలో ఎవరూ తాకలేని, తాకితే రాజకీయంగా నష్టోతామని అధికారంలో ఉన్న పార్టీలు భయపడిన అతి సున్నితమైన సమస్యలను నరేంద్ర మోదీ ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొని శాశ్వతంగా పరిష్కరించింది. ఈ నిర్ణయాలు కేవలం చట్టపరమైన మార్పులు మాత్రమే కాదు ? దేశ ఐక్యత, భావోద్వేగాలు, జాతీయ గర్వాన్ని తాకిన చారిత్రాత్మక విజయాలు. 2019 ఆగస్టు 5న పార్లమెంట్ రెండు సభల్లోనూ ఆర్టికల్ 370, 35ం రద్దు చేసి జమ్మూ-కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చారు. 1949లో "తాత్కాలిక నిబంధన"గా పెట్టిన ఈ ఆర్టికల్‌కు ఏడు దశాబ్దాల తర్వాత శాశ్వత ముగింపు పలికారు. ఫలితంగా కశ్మీర్ మారిపోయింది. 492 ఏళ్ల రామజన్మభూమి ? బాబ్రీ మసీదు వివాదానికి మోదీ హయాంలోపరిష్కారం లభించింది. దేశవ్యాప్తంగా ఒక్క గొడవ లేకుండా శాంతియుతంగా పరిష్కారం జరగడం చరిత్రలోనే అరుదైన ఘట్టం. ఆలయం కూడా నిర్మితమయింది. ఇప్పుడు అయోధ్య రోజుకు 2-3 లక్షల భక్తులతో నిండిపోతోంది ? హిందూ-ముస్లిం సామరస్యానికి చిహ్నంగా మారింది. ఈశాన్య రాష్ట్రాల్లో 2014 వరకు 30కి పైగా సాయుధ సంస్థలు యాక్టివ్‌గా ఉండేవి. మోదీ ప్రభుత్వం 11 ఏళ్లలో 12 పెద్ద శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది . దాదాపు 10,000 మంది మిలిటెంట్లు ఆయుధాలు వదిలిపెట్టారు. 1947 విభజన తర్వాత పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిన హిందూ, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ శరణార్థులకు 2024 మార్చి 11 నుంచి సీఏఏ కింద పౌరసత్వం మంజూరు ప్రారంభమైంది. ఇప్పటివరకు 14,000 మందికి పౌరసత్వం ఇచ్చారు. దశాబ్దాలుగా శిబిరాల్లో బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తోంది. ఈ సమస్యలను ఎవరైనా పరిష్కరించచగలరని ఎవరూ ఊహించలేదు. కానీ మోదీ చేశారు. ఇవే కాదు.. అభివృద్ధి పరంగా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రంగా .. గత పదకొండేళ్లలో దేశంలో అనూహ్యమైన మార్పులువస్తున్నాయి. ఇది మోదీ పాలనా ఘనతే. మోడీ ప్రధాని అయితే ముస్లింలకు బ్రతుకు ఉండదని చాలా మంది అనుకున్నారు. కానీ అలాంటి అనుమానాలను మోడీ ఏటా పంచలు చేశారు. ముస్లింలపై దేశంలో ఎక్కడా వివక్ష లేదు. ప్రభుత్వ పరంగా వారిపై బాధ్యతలను ఎప్పుడూ విస్మరించలేదు. పాలనలో వెల్ఫేర్ పథకాలు, శిక్షణలు, ఆర్థిక సహాయాలు ముస్లింలకు రేషియో ప్రకారం అందుతున్నాయి. మైనారిటీలకు రూ. 22,000 కోట్లు 2014-2024 మధ్యలో కేటాయించారు. ముస్లింలకు రూ. 32 కోట్లు స్కాలర్‌షిప్‌లు, ఖఓంజలో 11.8 కోట్ల ఇళ్లలో మైనారిటీలకు ప్రాధాన్యత , అయుష్మాన్ భారత్‌లో ముస్లింలు లబ్ధిదారులు, ముస్లిం మహిళలకు త్రిపుల్ తలాక్ రద్దు వంటివి చేసి చూపించారు.. నరేంద్రమోడీ గెలుపుల గురించి.. "నరేంద్ర మోడీ ఒక వ్యక్తి కాదు? ఒక దృగ్విషయం. ఆయన్ని ఓడించాలంటే ముందు ఆ దృగ్విషయాన్ని అర్థం చేసుకోవాలి." అని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఓ సందర్భంలో వ్యాఖ్యానించిన విషయం వీరు గుర్తు చేసుకోవచ్చు. ముందు నరేంద్రమోదీని ఓడించాలంటే.. ఆయన బలాలను గుర్తించాలి. బలహీనతలను గుర్తించాలి. కానీ ఇప్పుడున్న ప్రత్యర్థులకు అంత సామర్థ్యం లేదు. మోడీ కూడా విజయాలు వస్తున్నాయని ఎప్పుడూ నేల విడిచి సాము చేయలేదు. అదే ఆయనను అజేయుడిగా మారుస్తోంది.

# గూగుల్ డేటా సెంటర్ కోసం అడుగులు


## 60 శాతం సేకరణ పూర్తి




**విశాఖపట్టణం- సూర్య వాస్తవం :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రభుత్వం చాలా వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఒప్పందం జరిగిన నెల రోజులు కాక ముందే భూసేకరణ పూర్తి చేస్తోంది. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించే భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం పరిధిలో రైతులతో చర్చిస్తోంది. అన్నదాత డిమాండ్ మేరకు పరిహారం పెంచింది. అందుకే దాదాపు 60శాతానికిపైగా రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మిగిలిన వారిని కూడా ఒప్పించేందుకు ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనుంది ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే ఎలాంటి అడ్డంకులు లేకుండా గూగుల్ డేటా సెంటర్‌ను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేసేందుకు వేగంగా చర్యలు చేపడుతోంది. అన్నింటి కంటే ముఖ్యమైన భూసేకరణ ముమ్మరంగా చేస్తోంది. తుర్లవాడలో మూడు వందల ఎకరాలకుపైగా గూగుల్ సంస్థకు ఇవ్వబోతోంది. ఈ ప్రక్రియను సాఫీగా సాగేందుకు రైతులు డిమాండ్‌ల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వారు చెప్పినట్టుగా పరిహారం పెంచుతోంది. వారు చెప్పిన ఇతర విషయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని చెబుతోంది. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి ప్రభుత్వం భూములు సేకరిస్తోంది. తర్వాత ఏపీఐఐసీ నుంచి గూగుల్‌కు భూములు కేటాయిస్తారు. ఇప్పటి వరకు సేకరణ గుర్తించిన భూముల్లో 204 ఎకరాల వరకు డీపట్టా, రికార్డుల్లోకి చేరని శివాయ్ జమేదార్ భూములు ఉన్నాయి. ఇందులో డీ పట్టా భూములకు ఇరవై లక్షల పరిహారం అందజేస్తారు. రికార్డుల్లో లేని భూములకు పది లక్షల పరిహారం ఇస్తారు. వీటితోపాటు పట్టాలు ఉన్న రైతులకు ఇరవై సెంట్ల భూమిని, మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా అదే ప్రాంతంలో కేటాయించేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. ఇంటి కోసం ఇచ్చే స్థలాన్ని ఐదు సెంట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఆలోచన చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చేందుకు అంగీకరించి పత్రాలు అందజేసిన రైతులకు శనివారం నుంచి జమ చేయనుంది ప్రభుత్వం. మిగతా రైతులను ఒప్పించేందుకు గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలిసి తర్లువాలో పర్యటించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంకా వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన భూములకు పరిహారం పెంచాలని కూడా స్థానిక రైతులు డిమాండ్ చేశారు. వాటి గురించి కూడా ఆలోచిస్తామని గంటా మాట ఇచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళారులు వచ్చి తమ భూములను భారీ రేటుకు కొంటామని చెబుతున్నారని అన్నారు. గతంలో కూడా చాలా మంది తమకు తెలియకుండానే తమ భూములు కాజేశారని వాపోయారు. వాటికి సంబంధించిన కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా అనుమానం ఉంటే అధికారులతో మాట్లాడాలని గంటా చెప్పారు. మాయగాళ్ల సమాచారం పోలీసులకు ఇవ్వాలని, వారి పని ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు.

ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం దాదాపు 300 ఎకరాలకు పైగా భూమి కేటాయిస్తామని చెప్పడంతో పాటు డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి చట్టం మార్చి కొన్ని రకాల మినహాయింపులు కూడా ఇచ్చారు. దీంతో ఏపీ వైపు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. దేశంలోనే ఇది చర్చకు దారి తీసింది. టిడిపి కూటమి పాలన పట్ల ప్రజల సంతృప్తి చెందేలా ఉండడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడని అంశంగా మారింది. ఈ తరుణంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణకు అనేక రూపాల్లో అవాంతరాలు ఎదురయ్యాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా తీసుకోవడంతో.. రైతుల డిమాండ్లను సైతం పరిగణలోకి తీసుకున్నారు. పరిహారం విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవడంతో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం విశేషం.భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లువాడలో దాదాపు 300 ఎకరాలకు పైగా భూమిని గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆశించిన స్థాయిలో పరిహారం ఇవ్వడం లేదని.. పునరావాస చర్యలు చేపట్టడం లేదని రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కలుగజేసుకుంది. రైతుల్లో ఒక రకమైన అపోహలు సృష్టించేలా చేసింది. అయితే స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నిర్వాసితుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం సైతం భూమి కోల్పోయిన రైతుల విషయంలో కొన్ని రకాల పరిహారాలను పెంచింది. వారికి అన్ని విధాల అండగా ఉంటామని చెప్పడంతో దాదాపు 60 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం విశేషం. మిగతావారు సైతం భూములు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు.ఎకరా భూమి ఇచ్చిన వారికి.. 80 సెంట్లు సంబంధించిన పరిహారం? మిగతా 20 సెంట్లు కు సంబంధించి వేరేచోట భూమి కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. భూమి కోల్పోయిన ప్రతి రైతుకు మూడు సెంట్లు ఇంటి స్థలం చొప్పున వేరే చోట భూమి కేటాయించింది ప్రభుత్వం. పైగా భూముల విలువను పెంచుతూ.. ప్రతి ఎకరాకు 20 లక్షల వరకు పరిహారం పెంచుతూ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. అయితే ఇప్పటివరకు అడ్డంకులు సృష్టించిన వైసీపీ చోటా నాయకులు సైతం ఈ పరిహారం పెంచడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. స్వచ్ఛందంగా భూములు వదులుకునేందుకు సిద్ధపడుతున్నారు. వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేసి గూగుల్ డేటా సెంటర్కు ఆ భూమిని అప్పగిస్తే.. కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది సదరు సంస్థ.గూగుల్ డేటా సెంటర్ విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొంచెం అతిగా వ్యవహరించింది. దాని ద్వారా ఎటువంటి ఉద్యోగాలు రావని.. రాష్ట్రానికి కూడా ఆదాయం రాదని ప్రచారం చేయడం ప్రారంభించారు. అయితే ఆలస్యంగా స్పందించారు అధినేత జగన్మోహన్ రెడ్డి. పార్టీ శ్రేణులకు భిన్నంగా మాట్లాడారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఎంతో అభివృద్ధి ఉంటుందని.. అనుబంధ సంస్థలు పెద్ద ఎత్తున తరలివస్తాయని చెప్పుకొచ్చారు. అప్పటినుంచి వైసిపి నేతలు సైలెంట్ గా ఉండగా.. ఏకంగా వైసీపీకి చెందిన ఎంపీపీ కుటుంబం సైతం పెద్ద ఎత్తున ఆస్తులు వదులుకోవడం విశేషం.

# వన్ టైమ్ ఎంపీగానే గోరంట్ల



**అనంతపురం, సూర్య వాస్తవం :** మాజీ పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ కు ఈసారి కూడా వైసీపీలో టిక్కెట్ దొరకడం కష్టమే. ఆయన అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ వంటి నామినేటెడ్ పోస్టు ఇస్తారేమో కానీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం మాత్రం ఇక దొరకదన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. ఆయన వరసగా అనేక వివాదాలలో కూరుకున్నందున, పార్టీకి ఇబ్బందికరంగా మారినందున ఆయనకు ఎక్కడా అసెంబ్లీ, పార్లమెంటు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని తెలిసింది. గోరంట్ల మాధవ్ కు కూడా ఇటీవల కాలంలో చూచాయగా ఈ విషయాన్ని పార్టీ నాయకత్వం చెప్పినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా, పోలీస్ అధికారుల సంఘం నేతగా ఉండి, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ హిందూపురంలో బీసీలకు టిక్కెట్ ఇవ్వాలనుకుంటున్న జగన్ కు గోరంట్ల మంచి ఛాయిస్ గా కనిపించారు. దీంతో ఆయనకు ఈ ఎన్నికల్లో హిందూపురం పార్లమెంటు టిక్కెట్ దక్కింది. అన్నీ కలిసొచ్చి విజయం సాధించారు. గెలిచిన తర్వాత అనేక వివాదాల్లో చిక్కుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా మంచి పేరు తెచ్చుకున్నా వ్యక్తిగత విషయాలతో ఆయన ఇబ్బంది పడ్డారు. పార్టీని కూడా ఇబ్బందుల్లోకి నెట్టారు. సామాజికవర్గం కోటాలో తనకు సీటు దక్కుతుందని ఇన్నాళ్లు భావించిన గోరంట్ల మాధవ్ కు మాత్రం ఇక ఆశ నెరవేరనట్లేనని అనుకోవాలి... వైసీపీకి నమ్మకమైన నేతగా గోరంట్ల మాధవ్ ఉన్నప్పటికీ ఆయన పత్తికొండ, రాప్తాడు నియోజకవర్గాలపై కన్నేశారు. కానీ అక్కడ అప్పటికే వైసీపీకి చెందిన బలమైన నేతలున్న కారణంగా వచ్చే ఎన్నికల్లోనూ ఎక్కడా గోరంట్ల మాధవ్ కు సీటు దక్కే అవకాశాలు లేవు. తమ నియోజకవర్గాల్లో వేలు పెడుతున్నారంటూ అక్కడి నేతలు గోరంట్ల మాధవ్ పై వైసీపీ నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీంతో వైసీపీ కి చెందిన ముఖ్య నాయకుడు ద్వారా జగన్ గోరంట్లకు సమాచారం పంపారని, ఆ నియోజకవర్గాల్లో వేలు పెట్టవద్దని సూచించినట్లు తెలిసింది. వైసీపీ అధికారంలోకి వస్తే నామినేట్ పదవి మాత్రం ఖచ్చితంగా దక్కుతుంది. అందుకే గోరంట్ల మాధవ్ ఇటీవల కాలంలో సైలెంట్ గా ఉన్నారు.

## భగవాన్ సత్యసాయి బాబా

# నిస్వార్ధ సేవకు ప్రతిరూపం

**పుట్టపర్తి - సూర్య వాస్తవం :** పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి మహోత్సవాల సందర్భంగా, భారతమాతకు మరియు సత్య సాయి బాబాకు ప్రణామాలు అర్పిస్తూ తన ప్రసంగాన్ని ఆరంభించారు, ఈ పవిత్ర వేదికపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, తిరుపతి గవర్నర్ ఇంద్రసేన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి లోకేష్, తమిళనాడు మంత్రి శేగరబాబు, హైకోర్టు చీఫ్ జస్టిస్‌లు మరియు సత్య సాయి సంస్థకు చెందిన నాయకులతో కలిసి పాల్గొనడం తనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన చిన్ననాటి అనుభవాన్ని స్మరించుకుంటూ, 1964–65 మధ్య తన కుటుంబానికి సాయి బాబా ఆశీస్సులు అందాయని వివరించారు. తమిళమే తెలిసే తన అత్తయ్య ఒంటరిగా పుట్టపర్తికి వచ్చి 15 రోజులు ఉండి సాయి బాబా ఆశీస్సులు తీసుకు రావడం, భగవాన్ యొక్క దైవిక శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. “ఇక్కడకు రావడం దైవానుగ్రహం లేకుండా సాధ్యం కాదు,” అంటూ ఈ పవిత్రక్షేత్రాన్ని సందర్శించే అవకాశం వచ్చినందుకు కృతజ్ఞత వ్యక్తం చేశారు, భగవాన్ సత్య సాయి బాబాను శాంతి, ప్రేమ, నిస్వార్థ సేవల ప్రతిరూపంగా అభివర్ణిస్తూ, “లవ్ ఆల్ సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్ హార్ట్ నెవెర్ వంటి బోధనలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఓ తమిళ కవి తన పద్యాలను ఉదహరిస్తూ, ఇతరుల కోసం జీవించే జీవితం మాత్రమే నిజమైన ఆధ్యాత్మికత అని వివరించారు,సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ దేశవ్యాప్తంగా అందిస్తున్న మహత్తర సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉచిత విద్య అందిస్తున్న సత్య సాయి విశ్వవిద్యాలయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, ఉచిత గుండె శస్త్రచికిత్సలు, తాగునీటి ప్రాజెక్టులు, విపత్తు సహాయ కార్యక్రమాలు లక్షలాది మందికి జీవనాధారమ వుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజెక్ట్ పునరుద్ధరణలో మరియు చెన్నైకు నిరంతర తాగునీరు అందించడంలో సాయిబాబా చేసిన సేవలను గుర్తుచేశారు, ప్రపంచం నేడు సంఘర్షణలు, ఒత్తిడితో నిండిన సమయంలో భగవాన్ బోధించిన ప్రేమ, ఐక్యత, సేవ వంటి విలువలు మరింత అవసరమని వక్త స్పష్టం చేశారు. భగవాన్ మహాసమాధి తరువాత కూడా ఇక్కడికి వచ్చి సేవలో కొనసాగుతున్న భక్తులకు అభినందనలు తెలియజేశారు. సేవే మానవత్వాన్ని కలుపుతుంది. ప్రేమ ద్వేషాన్ని జయిస్తుంది. కుటుంబాల్లో, సమాజంలో, దేశంలో శాంతిని పెంపొందించడం మన బాధ్యత,” అని పేర్కొంటూ భగవాన్ వారసత్వాన్ని కేవలం మాటల్లో కాదు, సేవలో కొనసాగించాలని పిలుపునిచ్చారు. జై సాయి రామ్, జై హింద్, భారత్ మాతాకి జై అంటూ వక్త ప్రసంగాన్ని ముగించారు.









PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854